నేడు కుప్పం తిరుపతి గంగమాంబ అమ్మవారి విశ్వరూప దర్శనానికి సిఎం చంద్రబాబు

ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పి

-2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 21, మే 2025 | 8 పేజీలు

బరితెగింపు

- వీధి వ్యాపారస్తులపై టౌన్ ప్లానింగ్ అధికారుల కర్కశత్వం
- తక్షణమే వీధులు ఖాళీ చేయాలంటూ హుకుం
- మా బ్రతుకుల్లో దుమ్ము కొడతారా అంటూ వీధివ్యాపారులు గగ్గోలు
- అధికారుల అధికారుల చర్యలను అడ్డుకోబోయిన ఎఐటియుసి
- మంగళంలో రోడ్డులో తీవ్ర ఉద్రిక్తత
- ఎఐటియుసి నేతలను బలవంతంగా ఈడ్చుకెళ్లిన పోలీసులు
- అధికారుల తీరుపై విస్తుపోయిన ప్రజా సంఘాలు, నగరవాసులు
- పేదలపై ఝులుం ప్రదర్శిస్తారా అంటూ మండిపాటు
- వీధి వ్యాపారస్తులపై దౌర్జన్యానికి నిరసనగా రేపు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: చిరు వ్యాపారులపై కార్పొరేషన్ అధికారుల గుండాయిజం నశించాలి. బొంతాలమ్మ గుడి ఏరియాలో హాకర్స్ పై టౌన్ ప్లానింగ్ అధికారుల వీరంగం - హకర్స్ అండగా నిలబడ్డ రాధాకృష్ణ పై దౌర్జన్యం తిరుపతి కార్పొరేషన్ పరిధిలో జనసేన గూండాయిజం (చిత్తూరు రౌడీయిజం)- కార్పొరేషన్ అధికారులు. టౌన్ ప్లానింగ్ అధికారుల నేతృత్వంలో పదుల సంఖ్యలో పోలీసులు.. వందల సంఖ్యలో మునిసిపల్ కార్మికులు.. 4 జేసీబీలు 5 ట్రాక్టర్స్.. బొంతాలమ్మ గుడి ఆవరణలో యుద్ధ వాతావరణం.. చిరు వ్యాపారులపై దౌర్జన్యం.. బంకులు బద్దలు కొట్టి.. పండ్లు రోడ్లపాలు చేసి.. పైశాచిక ఆనందంలో చిరు వ్యాపారులపై చిందులేసిన అధికారులకు అడ్డొచ్చిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణపై పిడి గుద్దులు.. రోడ్లపై లాగి. చెప్పరాని పదజాలంతో తిడుతూ గాయాలైన చూడకుండా.. రక్తం కారుతున్నా పట్టించుకోకుండా పోలీసులు

-2లో

టీటీడీ ధర్మకర్తలమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు



- వార్త మెయిన్‌లో

ఆర్బీఐ ధోరణి మారాలి

ది విశాఖపట్నం సహకార బ్యాంకు డైరెక్టర్ జెవివి సత్యనారాయణమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి: దేశ పురోభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న సహకార బ్యాంకుల పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల పేరిట ఆంక్షలు విధించడం సరికాదని విశాఖపట్నం సహకార బ్యాంకు డైరెక్టర్ జెవివి సత్యనారాయణమూర్తి అన్నారు. ఆర్బీఐ విధిస్తున్న నిబంధనలతో సహకార బ్యాంకులు నిర్వీర్యం అవుతున్నాయని పేర్కొన్నారు. సహకార బ్యాంకులను కూడా జాతీయ బ్యాంకులతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందని వివరించారు. ది విశాఖపట్నం సహకార బ్యాంకు తిరుపతి శాఖ మహా సర్వసభ్య సమావేశం మంగళవారం తిరుపతిలోని గ్రంథమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జేబీవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా బ్యాంక్ సేవింగ్స్ ఖాతాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు విశాఖపట్నం సహకార బ్యాంకు కృషి చేస్తుందని వివరించారు. ఆన్లైన్ సేవలతో పాటు నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా ఇస్తున్న రుణాలు రికవరీ రేటు చాలా బాగుందన్నారు. అందుకే గతేడాది నిరర్థకస్తుల విలువ గణనీయంగా తగ్గిందని తెలిపారు. వాణిజ్య బ్యాంకులు లాభాపేక్షతో పనిచేస్తుంటే,

-2లో

సమిష్టి కృషి ఫలితమే కూటమికి అధికారం

-2లో

- పదవులు రాలేదని బాధపడొద్దు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం
- రాబోయే రోజుల్లో చిత్తూరులో ఉన్నత స్థాయి అభివృద్ధి
- చిత్తూరు నియోజకవర్గ మహానాడులో ఎమ్మెల్యే

బరితెగింపు

(మొదటి పేజీ తరువాయి) సైతం ఇలాగే జీప్‌లో ఎక్కించి అలిపిరి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం జరిగింది. తర్వాత భంకులు పందిళ్ళని పడగొట్టి చిరు వ్యాపారులపై మున్సిపల్ కార్యాలయ అధికారులు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కొన్ని సంఘాలలో కార్మికులు కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి ధర్నాలు చేసే ధైర్యం ఉందారా మీకు మా దయ దక్షణాలతో బతికే మీకు మమ్మల్ని ప్రశ్నిస్తారా అంటూ హాకర్స్ పై వారి వ్యాపారాలపై వారి బంకులపై వారి పందిళ్లపై ప్రతాపం చూపించి నేలమట్టం చేశారు. అడ్డు వచ్చిన ఏఐటియుసి నాయకులను అరెస్టు చేసే పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా... టౌన్ ప్లానింగ్ అధికారుల దౌర్జన్యానికి నిరసనగా... రేపు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి ఏఐటీయూసీ సిద్ధపడుతోంది దీనిపై ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సమావేశమైన నాయకులు రేపు కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి వేలాదిగా కార్మికులను సమీకరించాలని.. కమీషనర్ ఇచ్చిన మాటను సైతం లెక్కచేయకుండా ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా.. కమీషనర్ కి టౌన్ ప్లానింగ్ అధికారులపై కంప్లైంట్ చేశామన్న అక్కస్సుతో బొంతాలమ్మ గుడి వద్ద వీధి వ్యాపారస్తులపై చేసిన దౌర్జన్యకాండక నిరసనగా కార్పొరేషన్ కార్యాలయం ముట్టడికి సిద్ధపడాలని నిర్ణయించడం జరిగిందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథం ఏఐటియుసి నాయకులు ఎన్‌డి రవి. కేవై రాజా. శ్రీరాములు. వై.ఎస్ మనీ. శివకుమార్. శ్రీనివాసులు మహేంద్ర బాలాజీ. వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్బిఐ ధోరణి మారాలి

(మొదటి పేజీ తరువాయి) విశాఖపట్నం సహకార బ్యాంకు ఖాతాదారులకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. సహకార బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులు మరింతగా సహకారం అందించాలని కోరారు. రాబోయే కాలంలో ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలను విరివిగా ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా సభ్యులకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. బ్యాంకు సభ్యుల పిల్లలు వివిధ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకంగా నగదు బహుమతులను ఇస్తున్నట్లు చెప్పారు. సభ్యులు అనారోగ్యానికి గురైతే గరిష్టంగా పాతికవేల రూపాయల వరకు బ్యాంకు ఆర్థిక సాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం సహకార బ్యాంకు డైరెక్టర్ నారాయణమూర్తి, హైదరాబాద్ జోనల్ మేనేజర్ ప్రసాద్, తిరుపతి జోనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సునీత పెసర్ల పాల్గొన్నారు.

ఎర్రచందనం తరలిస్తున్న నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-పుత్తూరు: అక్రమంగా తరలిస్తున్న 107 కేజీ ఎర్రచందనంను పుత్తూరు అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారని .అలాగే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అటవీ శాఖ అధికారిణి మాధవి తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీ పురం మండలంలోని మైల చెరువు సమీపం నుంచి తమిళనాడుకు ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్నారని వచ్చిన రహస్య సమాచారంతో పిచ్చాటూరి, కైలాసనాథ బేస్ క్యాంప్ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఈ నెల 19 వ తేదీ రాత్రి మధ్యాహ్నం 10.30 గంటల సమయంలో ఎర్రచందనం దుంగలను వెతుకుతుండగా గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులను అటవీశాఖ సిబ్బంది పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ముద్దాయిలు కేవీబీ పురం మండలంలోని సదాశివ పురం పంచాయతీకలోని శ్రీనివాసాపురం గ్రామానికి చెందిన చిన్నబ్బ కుమారుడు సుబ్రహ్మణ్యం(49), ఏ.సుబ్రహ్మణ్యం కుమారుడు ఏ తిరుపాల్ (45) లు అని తెలిపారన్నారు. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా సుమారు 15 ఎర్ర చందనం దుంగలు దొరికాయని చెప్పారు. వాటి బరువు 107 కిలోలు అని వాటి విలువ సుమారు 67వేలరూపాయలుఉంటుందన్నారు. ఇదే విషయమై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

సమిష్టి కృషి ఫలితమే కూటమికి అధికారం

విశాలాంధ్ర-చిత్తూరు: నాయకులు, యువత, మహిళలు, కూటమి పార్టీల సమిష్టి కృషి ఫలితంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కలిసికట్టుగా ప్రతి ఒక్కరూ కష్టపడడం వల్లే చిత్తూరులోనూ విజయం సాధించామని.ఇది సమిష్టి విజయం అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చిత్తూరు నియోజకవర్గ స్థాయి మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. సందర్భంగా సందర్భంగా మాట్లాడుతూ పార్టీ చెప్పిన పని ప్రతిఒక్కటి ఫలితం ఆశించకుండా చేశాను కాబట్టే ఈరోజు విజయం సాధించామని. కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని వెళ్లాలని ఉద్దేశంతోనే. చిత్తూరులోని మాజీ శాసనసభ్యులు అందరినీ కలిసి మద్దతు అడిగానని.. ప్రతి ఒక్కరూ తమ మద్దతు తెలియజేసి ఎన్నికల్లో విజయానికి కృషి చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన దృష్ట్యా నామినేటెడ్ పదవులు, ఇతర పదవుల్లో సర్దుబాటు అవసరమైన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పదవులు రాలేదని బాధపడద్దని. ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేస్తామని.నష్టపోయిన నాయకులు, కార్యకర్తలకు ఆర్థిక భరోసా ఇచ్చే కార్యక్రమాలను చేపడతామని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా విజయం సాధించాలన్నారు. తెలుగుదేశం పార్టీ మరో 50 సంవత్సరాలు ఉత్సాహంగా పనిచేయాలనే ఉద్దేశంతో 50 శాతం పదవులు యువత, మహిళలకు ఇస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, రాబోయే రోజుల్లో పారిశ్రామికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి స్థానిక యువతకు చిత్తూరులోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే చిత్తూరు నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారులు, ఎక్స్ ప్రెస్ హైవేల పనులు వేగంగా జరుగుతున్నాయని, బుల్లెట్ ట్రైన్ వస్తుందన్నారు. స్థానిక ప్రజల అవసరాలు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు రూపొందించిన తీర్మానాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటికి అవసరమైన నిధుల మంజూరు కోసం కృషి చేస్తామన్నారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, పరిశీలకులు మారుతీ చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు మహానాడు ను ఉద్దేశించి మాట్లాడారు. గత వైకాపా పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, వ్యవస్థలు దెబ్బతీయడం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దౌర్జన్యాలు, అక్రమ కేసులుపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మహానాడు సందర్భంగా ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులను ఘనంగా సత్కరించారు. అనంతరం చిత్తూరు నగరపాలక పరిధిలోని డివిజన్ల వారిగా కమిటీల ఎన్నికలను చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏఎస్ మనోహర్, గాంధీ, పరిశీలకులు సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నాయకులు వసంత్ కుమార్, త్యాగరాజన్, మోహన్ రాజ్, పీటర్, రాజేశ్వరి, సుబ్బా నాయుడు, శశికర్ బాబు, జి హేమాద్రి నాయుడు, జయచంద్రబాబు నాయుడు, సీఎం విజయ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, క్లస్టర్, డివిజన్, గ్రామపంచాయతీ ఇన్చార్జులు, గుడిపాల, చిత్తూరు మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, యువత, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కుప్పం తిరుపతి గంగమాంబ అమ్మవారి విశ్వరూప దర్శనానికి సిఎం చంద్రబాబు

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా విచేయుచున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు ఎస్ పి పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే 21వ తేదీన బుధవారం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయ నున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తో కలిసి పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ద్రవిడ విశ్వవిద్యాలయం నందు హెలిపాడ్ నిర్వహణ మరియు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు ను పరిశీలించారు. అనంతరం కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ గుడి వద్ద బందోబస్తుల ఏర్పాట్లు పరిశీలించి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. తిరుపతి గంగమాంబ ఆలయం వద్ద భక్తుల రద్దీని పరిశీలిస్తూ ప్యాలెస్ రోడ్ నుండి నేతాజీ రోడ్డు వరకు జాతర సందర్భంగా వెలసిన దుకాణాలు, ఎగ్జిబిషన్ తదితర ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ తిరుగుతూ భక్తుల రద్దీ కారణంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుం డా అమ్మవారిని భక్తులు సంతృప్తిగా దర్శనం చేసుకొని వెళ్లేలా ఉండాలని, అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.

రీ ఓపెన్‌కి తావు లేకుండా పిజిఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి తావు లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా అర్జీల పరిష్కారంపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలు రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని, ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించా లని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకో వాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిశీలిస్తుంటారని, పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. సివిల్ సప్లై శాఖ ద్వారా దీపం పథకం కింద గ్యాస్ డెలివరీ, నాణ్యమైన బియ్యం సరఫరా పర్యవేక్షణ పరిశీలించాలని జిల్లా సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. రోడ్డు రవాణా సంస్థ బస్సులను సకాలంలో నడుపుతున్నారా, బస్సు స్టేషన్లో మౌలిక వసతులు ఎప్పటికప్పుడు మునిసిపల్ కమీషనర్లు, ఆర్డిఓలు ప్రయాణికులతో మాట్లాడి వివరాలను తెలుసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ప్రతి రోజు చెత్తను డోర్ టూ డోర్ సేకరిస్తున్నారా లేదా తడి చెత్త, పొడి చెత్తను విడి విడిగా సేకరించాలని యంపిడిఓలు, డిఎల్డిఓ సచివాలయం సిబ్బంది ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టులో ఘనంగా నడివీధి గంగమ్మ జాతర

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు గంగమ్మ జాతర సందర్భంగా సోమవారం ఉదయం అర్చకులు వేదమంత్రాలు నడుమ పూజలు నిర్వహించి ఈ పూజలకు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు పూతలపట్టుజగదీశ్వర్ రెడ్డి మరియు గౌహతి సుబ్బారెడ్డి ఉభయ దారులుగా వ్యవహరించారు. మంగళవారం ఉదయం ఐదు గంట లకు పూతలపట్టు గంగమ్మను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు అమ్మవారికి అంబలు పోసి పొంగల్ పెట్టి భక్తులకు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం కార్యక్రమం సాయంత్రం 7:30 గంటలకు సాంస్కృతి కార్యక్రమాలు పాటకచేరి మహిళలతో చెక్కభజనలు కోలాటం డ్రమ్ముల వాయిద్యములు తీర్థప్రతీర్థ ప్రసాదాలు. అందించారు. భక్తులు తమ మొక్కులు తీర్చుకొని అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు అమ్మవారిని ఊరేగింపులో భక్తులు గ్రామంలోని ప్రజలు వాయిద్య బృందంతో గంగమ్మ అమ్మవారిని పూతలపట్టు పురవీధుల్లో ఊరేగింపుగా భక్తులు ఉభయదారులు అమ్మవారి నిమజ్జ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు ఉభయ దారులు అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవా రిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలకు ప్రత్యేక మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా యందు అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్ యాజమాన్యముల పాఠశాలలలో పనిచేయు చున్న ఉపాధ్యాయులు స్టేట్ టీచర్స్ ట్రాన్స్ఫర్ రెగులేషన్ యాక్ట్ 2025 రిపోర్షన్ 2 ప్రిఫరెన్షియల్ కేటగిరికి, సంబంధించి ధృవీకరణ పత్రములు పొందవలసిన వారు తప్పనిసరిగా మే21 ఉదయం 9 గంటలకు జిల్లా ప్రభుత్వ సర్వజనుల ఆసుపత్రి, (శ్రీ వెంకటేశ్వర రుయా హాస్పిటల్) తిరుపతి జిల్లా నందు ప్రభుత్వం వారిచే ఏర్పాటు చేయబడుతున్న ప్రత్యేక మెడికల్ క్యాంప్ నకు హాజరు కావలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి కెవియన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సంబంధిత వైద్యులచే పరిశీలన చేయించుకొని నూతన మెడికల్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందవలెనని, ఈ క్యాంప్‌లో పొందిన సర్టిఫికేట్ ఆధారంతో మాత్రమే ఉపాధ్యాయులు బదిలీల యందు ప్రిఫరెన్షియల్ కేటగిరి వర్తింపజేయబడతాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కుల మతాలు లేని సమాజమే లక్ష్యం: ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-తొట్టంబేడు: కుల మతాలు లేని సమాజమే తమ లక్ష్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం పెద్దకనపర్తిలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే విగ్రహాలను మాజీ మంత్రి పరసారత్నంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఇద్దరు మహనీయుల విగ్రహాలను ఒకేరోజు ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే చాలా గొప్ప వ్యక్తులన్నారు. ఈ మహనీయుల కృషి ఫలితంగానే నేడు సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. వీరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం కూడా అంబేద్కర్, పూలే బాటలో నడుస్తోందన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు. ఇది ప్రజలు గమనించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, తాజా మాజీ అధ్యక్షులు గాలి మురళినాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, కన్నలి ప్రవీణ్ రెడ్డి, సీపీఐ నేత చిన్నం పెంచలయ్య, రెడ్డివారి గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కిశోరి వికాస్

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని 189 కొత్తపల్లి గ్రామంలో "కిశోరి వికాస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యంగా 11-18 ఏళ్ల వయస్సు గల బాలికల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడేలా రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా బాలికలలో ఆరోగ్య పరిరక్షణ, వ్యాయామ ప్రాముఖ్యత, పోషకాహారం అవసరం, వ్యాధినిరోధక శక్తి పెంపు వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది. అదేవిధంగా, చదువు కొనసాగించడం, బాల్య వివాహం నివారణ, మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం వంటి విషయాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఐసీడీఎస్ కోఆర్డినేటర్ శివ మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ బాలికల్లో చైతన్యం నింపేందుకు ఎంతో అవసరం. లింగ వివక్షను సమూలంగా అణిచివేసి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. సీడీపీఓ శామ్ సుగుణ కుమారి మాట్లాడుతూ, "బాలికలు తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి. ఈ వయస్సులో చేసే నిర్ణయాలు భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి" అన్నారు. సూపర్‌వైజర్ తోయజాక్షి మాట్లాడుతూ, "ప్రతి బాలిక తన హక్కులను తెలుసుకోవాలి. విద్య మరియు ఆరోగ్యమే వారి భద్రమైన భవిష్యత్తుకు పునాది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక అంగన్వాడి టీచర్లు గౌరి, రాణి, నిర్మలలు, అలాగే ఆషా వర్కర్లు ఎలవతి, భాగ్య, పాల్గొన్నారు. వారు బాలికలకు తగిన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు ఆసక్తిగా వినిపించి, తమ సందేహాలను నిర్వాహకులతో పంచుకున్నారు. వారు పలు ఆరోగ్య, విద్య సంబంధిత ప్రశ్నలు అడిగి, స్పష్టమైన సమాచారం పొందారు. ఇది వారికి స్ఫూర్తినిచ్చే అనుభవంగా నిలిచింది.గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఇది బాలికలలో జ్ఞానం పెంచి, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగడంలో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

నేడు పూతలపట్టు నియోజకవర్గ మినీ మహానాడు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం మినీ మహానాడు రేపు అనగా బుధవారము. 21వ తేదీ ఉదయం 10 గంటలకు పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కె.మురళీమోహన్ ఆధ్వర్యంలో కాణిపాక క్రాస్ రోడ్‌లో ఉన్న బాలాజీ కళ్యాణ మండపం నందు తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమమునకు పూతలపట్టు నియోజకవర్గం లోని ఐదు మండలాలకు అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరుకున్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల దెవలప్మెంట్ ఆఫీసు నందు సాధారణ సర్వ సభ్య సమావేశము మంగళవారము సాదా సీదాగా జరిగింది. ఈ సమావేశానికి మండ లంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు రావడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డప్ప మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో అందరికీ పనులు కల్పించాలని లేనిపక్షంలో కరువు పనులకు వచ్చే కూలీలు అనేక రకాలుగా ఇబ్బందులు పడతారని తెలియజేశారు. పంచాయతీలలో బోర్ల నిర్మాణము వాటికి కావాల్సిన మోటార్ల సరఫరా అన్ని సకాలంలో చేయటానికి సిద్ధంగా ఉన్నాయని వీటిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. రోడ్లకు సంబంధించి ఇంకా కొన్ని సిసి రోడ్లు వేయాల్సిన అవసరం ఉందని త్వరలోనే అవి కూడా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సర్పంచులు ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు వివిధ శాఖల అధికారులు సలహాలు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కేశవులు ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తెలుగు భాష పై తల్లిదండ్రులకు మక్కువ పెరగాలి

తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాథం నాయుడు

విశాలాంధ్ర-గంగవరం: తెలుగు భాషపై తల్లిదండ్రు లు మక్కువ పెంచు కోవాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షు లు పి.తులసి నాథం నాయుడు కోరారు. మంగళవారం కళామందిరం లో ఉచిత వేసవి శిక్షణ ముగింపు సందర్భంగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తులసినాథం నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆంగ్లభాషపై మోజుతో పిల్లలకు తెలుగు చదవడం, రాయడం రాకపోయినా పట్టించుకోవడం లేదన్నారు. అందుకే వేసవి శిక్షణ శిబిరంలో తెలుగు చదవడం రాయడం నేర్పించడంతోపాటు రోజుకు ఒక నీతి పద్యం, కథ నేర్పించామన్నారు. సంస్థ కార్యదర్శి పుష్ప మాట్లాడుతూ తెలుగు భాషతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పడానికి ఈ 20 రోజులు కృషి చేశామన్నారు. ప్రముఖ రచయితలు మాధవరెడ్డి, చంద్రశేఖరయ్య మాట్లాడుతూ సెలవుల్లో తమ సమయాన్నంతా వెచ్చించి ఉచితంగా పిల్లలకు తెలుగు భాష నేర్పడమే కాక ప్రతిరోజు వారికి చిరుతిండి అందించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలు పద్యాలు నేర్చుకొని పాడుతుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంట్లో కూడా రోజుకు ఒక పద్యం నేర్చుకునేలా ప్రోత్సహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఈ శిక్షణలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పుస్తకాలు, గోల్డ్ మెడల్స్ బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్ర, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఆన్ కాల్ డ్రైవర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో పరిధిలో ఆన్ కాల్ డ్రైవర్ల కోసం అర్హులైన... ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిపో మేనేజరు మునిచంద్రయ్య కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హెవీ లైసెన్స్ తీసుకున్న తర్వాత 18 నెలలు పూర్తయిన వారు, ఆధార్ కార్డు, దరఖాస్తును శ్రీకాళహస్తి డిపో మేనేజర్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలలోపు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు 9959297947 లేదా 9063774464 సంప్రదించాలని డిపో మేనేజరు మునిచంద్రయ్య తెలిపారు.

జిల్లా మహానాడును విజయవంతం చేయాలి - చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరులోని జిల్లా పార్టీ కార్యాలయం లో గురువారం జరిగే జిల్లా మహానాడు ను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులు పాటు కడపలో జరగనున్న మహానాడు నేపథ్యంలో సన్నాహకం గా చిత్తూరు పార్లమెంట్ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం లో పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

బొజ్జల జన్మదిన వేడుకలకు తరలిరండి

టిడిపి యువ నేత మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈనెల 22వ తేదీ ఘనంగా నిర్వహిస్తున్నట్టు టిడిపి మీడియా కోఆర్డినేటర్, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఆ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కటింగ్ ఉంటుందన్నారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకలలో పాల్గొనాలని ఆయన కోరారు.

పాలనాధక్షుడికి పట్టంకట్టిన విజనరీ ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-చంద్రగిరి: పాలనాదక్షుడు డాలర్స్ దివాకర్ రెడ్డికి విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుడా అధ్యక్షులు గా పట్టం కట్టడం గర్వించదగ్గ విషయమని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళిరెడ్డి తెలిపారు. తుడా అభివృద్ధి డాలర్ దివాకర్ రెడ్డి తోనే సాధ్యమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దీర్ఘ దృష్టితో తుడాభివృద్ధిని ఆకాంక్షించి తుడా చైర్మన్ పదవిని డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డికి అప్పగించారన్నారు. తుడా చైర్మన్ కీలక పదవి అని దివాకర్ రెడ్డి మార్కు ఆ పదవిలో కనపడు తుందని ధీమాగా తెలిపారు. మన ప్రియతమ యువనేత డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ గా ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం తిరుపతి సెంట్రల్ పార్క్ రోడ్ ఎదురుగా (తుడా సర్కిల్) మధ్యాహ్నం 3.30 గం.లకు జరుగుతుందన్నారు.కావున కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు డాలర్స్ అభిమానులు అందరూ వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తపసి కోరారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని 25 పంచాయతీలలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరియు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలో గృహ నిర్మాణ లబ్ధిదారులతో సంబంధిత అందుబాటులో ఉండాలని ఎంపీడీవో బాలాజీ మంగళవారం తెలిపారు వారు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కలసి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అవగాహన కల్పించాలన్నారు. పెద్దపంజాణి పంచాయితీ భద్రాచలం గ్రామంలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కలుగజేసే కార్యక్రమంలో ఎంపీడీవో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున పాల్గొన్నారు.

చంద్రగిరిలో మినీ మహానాడు విజయవంతం

- కష్టపడిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలే నిజమైన బలమని, వారిని కుటుంబ సభ్యులుగా భావించి కంటికి రెప్పలా కాపాడుకుంటానని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) అన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ్ రిసార్ట్స్‌లోని టిడిపి కార్యాలయంలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రారంభంలో పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్తలకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ నేను అందరికి అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టాను. జూన్ మొదటి వారం నుంచి ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు పర్యటనలు చేస్తాను. పార్టీ విజయానికి కృషి చేసిన వారికి పదవులు, నామినేటెడ్ హోదాలు కట్టబెడుతున్నాను అని తెలిపారు. స్థానిక ఎన్నికల విజయం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం అని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చిత్తూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం షాడో ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తూ భూ కబ్జాలు, మట్టి, ఇసుక మాఫియాలో లాభాల కోసం ప్రజాధనాన్ని దోచింది. టిడిపి కార్యకర్తలు వారి చిల్లర చేష్టలకు భయపడాల్సిన అవసరం లేదు అని విమర్శించారు. తుడా చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ కష్టపడిన వారికి మాత్రమే గుర్తింపు ఇస్తోంది. చంద్రగిరి అభివృద్ధికి ఎమ్మెల్యే నానితో కలిసి పనిచేస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాం అని తెలిపారు. మినీ మహానాడులో ఆమోదించిన ఐదు తీర్మానాలు: స్వర్ణముఖి నదిపై వంతెనల నిర్మాణం, రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరు, వైసీపీ పాలనలో టిడిపి కార్యకర్తలపై ఉన్న అక్రమ కేసుల ఉపసంహరణ, యువత ఉపాధికి పరిశ్రమల స్థాపన, నాయకులు, కార్యకర్తలకు అధిక సంఖ్యలో నామినేటెడ్/పార్టీ పదవులు కేటాయించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కుమార్ రాజా రెడ్డి, వి.రమేష్ రెడ్డి, కేశవుల నాయుడు, శివ కోటిరెడ్డి, హేమాంబరధర్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ వి.సుబ్రహ్మణ్యం నాయుడు, బడి సుధా యాదవ్, బెల్లంకొండ మురళి, జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, ఎన. చిన్నబాబు, మునిశేఖర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

జిల్లా చేనేత ఏడి రమేష్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా మరియు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందని జిల్లా చేనేత ఏ.డి రమేష్ వెల్లడించారు. మండలంలోని తలారి పెట్టు, కల్లివెట్టు, గ్రామాలలో మంగళవారం వెలుగు సమైక్య అధికారి ఏ.పి.ఎం మునెయ్య ఆధ్వర్యంలో చేనేత కార్మికుల కుటుంబాలను సందర్శించారు అనంతరం ఆయన చేనేత కార్మికుల మహిళా సంఘాల సభ్యులతో గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా చేనేత అసిస్టెంట్ డైరెక్టర్, రమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికుల జీవన విధానాలపై భారత ప్రభుత్వ పథకం. గ్రామీణ జీవనోపాదుల మిషన్ ద్వారా గ్రామీణ పేద కుటుంబాలను ఆర్థికంగా మరియు సామాజికంగా బలోపేతం చేయడానికి సహాయపడుతుందన్నారు. తిరుపతి జిల్లాలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేసుకొనుటకు బుచ్చినాయుడు కండ్రిగ, దక్కలి, చిన్నగొట్టిగల్లు, మండలాల్లో ఏర్పాటు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందులో మహిళ సంఘాల్లో ఉన్న చేనేత కార్మికులు కు జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ లక్ష్యాలు మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి సమన్వయంతో చేనేత పరికరాలు జాక్వర్డ్, మోటారైజ్డ్ లిఫ్టింగ్ డివైజ్ లాంటివి సబ్సిడి ద్వారా ఇవ్వడం తో పాటు. ఇది చేనేత క్లస్టర్ గా ఏర్పాటు చేస్తే మీరు తయారు చేసే వస్త్రాలు విలువ పెంపుదల మార్గాలు తెలియ జేయటంతో పాటు, బ్రాండింగ్, ప్యాకింగ్, క్యూ.ఆర్.కోడ్ మార్కెటింగ్ చేసుకొనే మార్గాలు చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత అసిస్టెంట్ డెవలప్ మెంట్ అధికారి కిరణ్మయి, వెలుగు సి.సి వెంకటరత్నం, వి.ఓ.ఎ లు మునిశేఖర్, సుభాషిణి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

తుమ్మలగుంట టిడిపి గ్రామ అధ్యక్షుడిగా పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని సీనియర్ నేత దొడ్ల కరుణాకర్ రెడ్డి అండదండలతో, తెలుగుదేశం పార్టీ గ్రామీణ కుటుంబ సభ్యుల సంపూర్ణ మద్దతుతో పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి అలియాస్ భాను తుమ్మలగుంట టిడిపి గ్రామ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, "ఈ పదవి నాకు రావడమంటే బాధ్యతగా భావిస్తున్నాను. ఎల్లప్పుడూ పార్టీకి, గ్రామానికి నిబద్ధతతో సేవలందిస్తాను," అని తెలిపారు. తన నియామకానికి కృతజ్ఞతగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని మంగళవారం తుమ్మలగుంట టిడిపి కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ఎన్టీఆర్ నగర్ గంగ జాతరలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ లో మంగళవారం నిర్వహించిన గంగ జాతరలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, జాతర నిర్వాహకులు ఈయనకు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ... జాతరలు, ఉత్సవాలు, పండుగలు మన సంస్కృతిలో భాగమన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఇందుకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. అమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని... ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్, గాలి చలపతి నాయుడు, మునిరాజానాయుడు, రవీంద్రనాథ్ రెడ్డి, దుర్గా ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, నెమళ్లూరు సుబ్రహ్మణ్యం, వినయ్, సుధాకర్ రెడ్డి, పూల సురేష్, రాజ, శివకుమార్, అనూష, సునీత, నాగమ్మ, తేజ, బాబు, మునికుమార్, శేషు, వెంకటేష్, కాలేషా, గోఫి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కిషోరీ బాలికలకు అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని, రామానుజు పల్లి అంగన్వాడీ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత సంపూర్ణ ఆరోగ్యం పోషకాహారం సమాజంలో మారుతున్న కాలానుగుణంగా బాలికలు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. మహిళా సంరక్షణ కార్యదర్శి గీతామాధురి మాట్లాడుతూ బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది రామచంద్రయ్య. అంగనవాడి టీచర్ శారద, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

వర్షపు నీటికి దారేది !

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లి లో హైస్కూల్ వీధి ఎదురుగుండా గాంధీ బొమ్మ ముందుభాగం కొద్దిపాటి వర్షానికే సముద్రాన్ని తలపిస్తుంది.వర్షపు నీరు ఎటుపోవాలో దిక్కుతోచక అక్కడే సముద్రంలా ఉండిపోయాయి.ఈ మధ్య డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంటే గాంధీ వీధిలో నూతనంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు,పూర్తికూడా ఐనది.ఐతే కాలువల్లో కి నీరు వాటం ఎలా వెళ్ళాలో మేస్త్రీలు ఎలా పెట్టారో తెలియదు, వర్షం పడగానే వర్షపునీరు మొత్తం రోడ్డుపైనే ఉండి పోయినది.కావున సంబంధిత అధికారులు వర్షపు నీరు పోవడానికి దారి చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి గ్రామంలో పూలే ,అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగీతం గొప్ప జిల్లా అధ్యక్షురాలు కె చారులత, జిల్లా గాయకులు హరి బాబు దప్పుసూరి నాగభూషణం తదితరులు పాల్గొని అభ్యుదయ చైతన్య గీతాలను ఆలపించారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి పరిధిలోని నార్త్ సెక్షన్ లో 33/11 కె.వి. అలిపిరి ఎస్.లో గల 33/11 కె.వి. రాముల వారి టెంపుల్ ఫీడర్ విద్యుత్ మరమ్మతులు కొరకు మరియు ట్రీ కటింగ్ క్లియరెన్స్ వర్క్ కొరకు తేది 21.05.2025 బుధవారం నాడు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును అని ఏపి.ఎస్పీ.డీసీయల్ ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్న కోటిచంద్ర శేఖర్ రావ్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున కె .బి. లేఔట్, సింగలగుంట , తదితరు పరిసర ప్రాంతాల వినియోగదారులందరు విద్యుత్ సరఫరాలో నీ ఆంతరాయన్ని గమనించి సహకరించవాలసినీదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

జగనన్న పేరు పైన గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలిచ్చారు కానీ

స్థలాలు చూపించడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారు

విశాలాంధ్ర-పుత్తూరు: విజయపురం మండలం కె.వి.పురం దళితవాడలో గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన జగనన్న ఇంటి పట్టాలకు స్థలాలు చూపించాలి అని కోరుతూ 23 5 2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు కె.వి.పురం సచివాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలు. సీపీఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్.విజయపురం మండలంలోని కె.వి.పురం దళితవాడలో విజయపురం మండల నాయకులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం సర్వేనెంబర్ 183 నందు సుమారు 78 మందికి ఇంటి పట్టాలు జగనన్న కాలనీ పేరు పైన ఇవ్వడం జరిగింది పట్టాలు ఇచ్చారు కానీ ఇంటి స్థలాలు చూపించడంలో రెవెన్యూ. అధికారులు. మరిచిపోయారు. దీనిపైన గత 40 రోజులుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ నగిరి ఆర్డీవో కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్వో ఆర్డీవో కె.వి.పురం గ్రామంలోని భూమిని పరిశీలించడం జరిగింది. అయినా ఇప్పటివరకు భూమికి సంబంధించి ఎంతవరకు రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కావున సిపిఐ పార్టీగా ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారికి ఇంటి స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు.అనేక పోరాటాలు చేసిన రెవెన్యూ అధికారులు స్పందించలేదు. కావున శుక్రవారం ఉదయం 10 గంటలకు కె.వి.పురం సచివాలయం దగ్గర సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టాలని తీర్మానం చేయడం జరిగింది. ఎప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు యేసయ్య విజయపురం మండల నాయకులు రవి ,గ్రామ కమిటీ నాయకులు రవి, సుబ్రహ్మణ్యం ఏసు రాణమ్మ పూర్ణిమ జయంతి రేఖ జయలలిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త తరహా మోసగాడు అరెస్ట్

- ఐదు కార్లు స్వాధీనం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో కొత్త తరహా మోసం కేసు వెలుగులోకి వచ్చింది. కార్లను అద్దెకు తీసుకుని అద్దె చెల్లించకుండా మోసం చేస్తున్న వ్యక్తిని సీఐ తిమ్మయ్య, ఎస్సై విశ్వనాథ నాయుడు లు మంగళవారం అరెస్టు చేశారు. సంబంధించిన వివరాలు సీఐ, ఎస్ ఐ, లు చెంగయ్య అలియాస్ ప్రవీణ్ మండలంలోని నెలవాయి గ్రామానికి చెందిన వ్యక్తి, ఆధార్ కార్డు ప్రకారం సత్యవేడు మండలం మాదన పాలెం గ్రామానికి చెందినట్లు అడ్రస్ ఉన్నది. సదరు ఈ వ్యక్తి శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన, జావీద్, శివ, వద్ద ఇతిహాస్, ఇనోవా, మూడు స్విఫ్ట్ డిజైర్ కంపెనీ లకు చెందిన కార్లను నెల బాడుగ కింద తీసుకున్నారు, ఒక్కో కారుకు నెలకు అద్దె సుమారు 45 రూపాయలు ఐదుగు చెల్లించే విధంగా అగ్రిమెంట్ చేసుకున్నారు సదరు చెంగయ్య ఒక నెల అద్దె మాత్రమే చెల్లించాడు. తరువాత మూడు నెలల అద్దె చెల్లించకుండా తిరిగి కార్లు అప్పగించకుండా జావీద్ శివ,లను మోసం చేస్తూ వస్తున్నాడు. వీరు మోసపోయామన్న సంగతి గ్రహించి బాధితులు బి ఎన్ కండ్రిగ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో వాహనాలను గుర్తించి ఐదు కార్లు ను స్వాధీనం చేసుకొని, నిందితుడిని అరెస్టు చేశామన్నారు, కొంతమంది యువకులు, సులువైన మార్గంలో డబ్బులు సంపాదించడంపై కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారు. కొత్త పంథాలు వెతుకుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. చివరకు అడ్డంగా దొరికి జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పొన్నామల్లై, రమేష్, వరముని, అనిల్ పాల్గొన్నారు.

వైఖానస ఆగమ సలహా కమిటీ నియామకం

విశాలాంధ్ర -తిరుపతి : గత మార్చి నెలలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు టీటీడీ ప్రస్తుత వైఖానస ఆగమ సలహా కమిటీని రద్దుచేసి, కొత్త కమిటీని నియమించింది. ఐదుగురు సభ్యులతో కూడిన కొత్త వైఖానస ఆగమ సలహా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు ఏ.ఎస్.శ్రీ కృష్ణ శేషాచలం దీక్షితులు, ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలోని వైఖానస ఆగమ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పరాశరం భవనారాయణాచార్యులు, చెన్నైకు చెందిన పి.కే.వరదన్ భట్టాచార్యార్, గోవిందరాజ స్వామి దేవాలయంలోని సంభావన అర్చకులు ఏ.అనంతశయన దీక్షితులు, మాజీ అర్చకులు ఏ.ఖద్రీ నరసింహాచార్యులను నూతన ఆగమ సలహా కమిటీలో సభ్యులుగా నియమించడం జరిగింది. వీరి పదవీకాలం రెండేళ్ల పాటు కొనసాగనుంది.

సాహితీకారుల మరణం సమాజానికి తీరనిలోటు..

సంస్మరణ సభలో వక్తలు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగరంలో ఇటీవల పరమపదించిన శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల తెలుగు శాఖ పూర్వ అధ్యాపకురాలు డాక్టర్ ప్రేమావతి, రైల్వే శాఖ విశ్రాంత ఉద్యోగి గొల్లపిన్ని సుబ్రహ్మణ్య శర్మ వంటి సాహిత్య కారుల మరణము తెలుగు సాహితీ ప్రపంచానికి తీరని లోటు అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం సాయంకాలం స్థానిక బైరాగి పట్టెడ లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం (తిరసం) నిర్వహించిన సంస్మరణ సభలో పాల్గొన్న తిరసం కార్యనిర్వాహక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా ప్రేమావతి తిరుపతిలోని సాహితీ సభలలో ఉత్సాహంగా పాల్గొంటూ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారన్నారు. అలాగే, ఉద్యోగం వేరైనా తెలుగు సాహిత్యం పై గట్టి పట్టు కలిగిన గొల్లపిన్ని సుబ్రహ్మణ్య శర్మ నిరంతరము సాహిత్య అభిమానులతో కలసి మెలసి ఉండే వారిని తెలిపారు.కార్యక్రమంలో ఇంకా తిరసం అధ్యక్షులు సాకం నాగరాజ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, మధురాంతకం నరేంద్ర, రాసాని, తిరుపతి జిల్లా అరసం అధ్యక్ష , కార్యదర్శులు యువశ్రీ మురళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, కథా రచయితలు ఆర్ సి కె రాజు, పేరూరు బాలసుబ్రమణ్యం, గంగవరం శ్రీదేవి, బి.రవి, కృష్ణవేణి, ఆకుల మల్లేశ్వరరావు ,గొడుగుచింత గోవిందయ్య, టెంకాయల దామోదరం, ధర్మయ్య, జిల్లేళ్ళబాలాజి, గజేంద్ర, దామోదర గుప్తా, తిరవాయిపాటి రాజగోపాల్,చంద్రశేఖర్ నాయుడు ,సత్యాలబాదుల్లా , విశ్వనాథ రెడ్డి తదితరులు పాల్గొని దివంగత రచయితలు డాక్టర్ ప్రేమావతి, గొల్లపిన్ని సుబ్రహ్మణ్యం లకు ఘన నివాళి అర్పించారు.

బెట్రాయస్వామి దేవాలయంలో విశేష పూజలకు కృషి

విశాలాంధ్ర - కుప్పం : బేట్రాయస్వామి వారి దేవాలయం లో నిత్య విశేష పూజలకు కృషి చేస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. గుడిపల్లి మండలం ఓ ఎన్ కొత్తూరు పంచాయతి పెద్దకొటామకనపల్లి లో వెలసిన ఈ ఆలయ అభివృద్ధి కొరకు ప్రయత్నిస్తున్నామని అందులో భాగంగానే బెట్రాయస్వామి వారి ఆలయం ను దేవాదాయ శాఖ నందు రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. దేవాదాయ శాఖ నందు రిజిస్ట్రేషన్ చేయడానికి ఎవరికయినా అభ్యంతరాలు ఉంటే వారం రోజుల లోపల చిత్తూరు దేవాదాయ శాఖ కమీషనర్ వారికి తెలియబారచాలని వారు కోరారు.

పేట బస్టాండ్లో పోకిరిలు!

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ లో చీకటి. పడితే యువకులు వీరంగం చేస్తూ మద్యం, గంజాయి మత్తులో బస్టాండ్ లోని ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న పట్టించుకొనే నాథుడు లేకుండా పోయారు, బస్టాండ్ లో సీసీ కెమెరాల నిఘా ఉన్న పోకిరి యువకులు మమ్ముల్ని ఎవరు ఏమి చేయలేరనే ధీమాతో రెచ్చిపోతున్నారు. దీనిపై స్థానికులతో పాటు ప్రయాణికులు ఆందోళనతో పాటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇటు ఆర్టీసీ ఉద్యోగులు గాని, పోలీసులు గాని శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడు రాష్ట్రలతో పాటు తిరుపతి, నెల్లూరు, జిల్లాలకు ప్రధాన కేంద్రం అయిన నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ లో రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ లకు రాత్రి 7 గంటల నుంచి 12 గంటల వరకు వందల మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ బస్టాండ్ వద్ద నుంచే ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణిస్తూ ఉంటారు. ఈ ఆర్టీసీ బస్టాండ్ తో పాటు బైట కూడా పోలీసులు సీసీ కెమెరాల నిఘా పెట్టారు. ఈ బస్టాండ్ ఎదురుగానే మూడు మద్యం షాపులు ఉండటంతో పట్టణంలోని పోకిరి యువకులు తో పాటు ఇతర ప్రాంతాల కు చెందిన వారు కూడా ఇక్కడ మద్యం సేవించి వారికి కేర్ఫ్ బస్టాండ్ గా మారడంతో హల్ చల్ చేయడం తో పాటు ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న పట్టించుకొనే నాథుడు లేకుండా పోయారు. బస్టాండ్ ప్రాంతంలో మద్యం అమ్మకాలు రాత్రి, పగలు తేడా లేకుండా నిత్యం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుంది అదే విధంగా చిల్లర దుకాణాలు కూడ అందుబాటులో ఉండటంతో మద్యం సేవించి వారికి అన్ని అందుబాటులో ఉండటంతో వీరి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది అని స్థానికులు చెబుతున్నారు. మద్యం మత్తులో దూర ప్రాంతాలకు ప్రవేట్ బస్సులు కోసం వేచ్చి ఉండే ముఖ్యంగా సాఫ్ట్ వేర్ యువతలు ఉద్యోగులు భయంతో బిక్కు బిక్కు మంటూ ఎప్పుడు బస్సు వస్తుందా అని ఎదురుచూస్తున్న అని వారి కుటుంబ సభ్యులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక నాయుడుపేట నుంచి ముఖ్యంగా శని, ఆది వారాలలో వందల మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ కు ప్రయాణిస్తూ ఉంటారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి పెద్ద ఎత్తున ప్రయాణికులు నిత్యం రద్దీగా ఉంటుంది. అన్ని ప్రాంతాలకు కేంద్రంగా ఉన్న నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. మద్యం మత్తులో ఉన్న యువకులు అసలు ఏమి చేస్తున్నారో అర్థం కాలేని పరిస్థితి ఉండటంతో వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి ఒంటరి మహిళలే లక్ష్యంగా చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి 152 గ్రాములు బంగారు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.గత కొద్ది రోజులుగా సోమల, గంగవరం, పెద్దమండ్యం, చిన్నమండ్యం, గాలివీడు మరియు నిమ్మనపల్లె మండలాల్లో ఒంటరిగా దారిలో వెళ్తున్నా మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగ్ కి పాల్పడుతున్న పి.టి.యం మండల పరిధిలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన పెద్దశెట్టి శంకర, మదనపల్లి బసినికొండ కి చెందిన సాధనాల హరి అనే ఇద్దరు వ్యక్తులను పట్టుకొని చైన్ స్నాచింగ్, దొంగతనాలు పలు నేరాలపై ఉక్కుపాదం మోపి, ఈ విషయముగా చిత్తూరు జిల్లా ఎస్.పి మణికంత చందోలు, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చైన్ స్నాచింగ్ నేరస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టమని ఇచ్చిన ఆదేశాల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ పలమనేరు గారి పర్యవేక్షణలో పుంగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ భూపాల్ మరియు సోమల యస్సై శివశంకర్ మరియు పలమనేరు ఐడి పార్టీ సిబ్బంది ఏ.యస్సై శ్రీనివాసులు నాయుడు పోలీస్ సిబ్బంది అల్లాఉద్దీన్, శశిధర్, ఎల్లప్ప ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. పోలీసులు వీరిని అదుపులోకి తీసుకుని మొత్తం 6 చోట్ల ఒంటరిగా ఉన్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్ చేసి సుమారుగా 152 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ మొత్తం విలువ 10 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరిపై గత మూడు నెలలుగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో చైన్ స్నాచింగ్ దొంగతనములు చేస్తూ ఇంతవరకు తప్పించుకొని తిరుగుతుండగా చిత్తూరు జిల్లా యస్పి మణికంత చందోలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది.ఈ చైన్ స్నాచింగ్స్ కేసులో నిందితులను పెట్టుకోవడం లో ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందిస్తూ,డిఎస్పీ దేగల ప్రభాకర్ చేతుల మీదగా రివార్డు లు ఇవ్వడం జరిగింది.

వజ్రం కిషోర్‌కు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : పలు సేవా సంఘాల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ యుక్త వయసు నుండే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వజ్రం కిషోర్‌ను శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దుశ్శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కిషోర్ క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన సీనియర్ క్రియాశీలక నాయకుడు అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కొనియాడారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని తుచ తప్పకుండా పాటిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించేవారని తెలిపారు. రాబోయే రోజులలో అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా భగవంతుని ఆశీస్సులు కిషోర్ కు ఉండాలని సుధీర్ అభిలషించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి, గాలి చలపతి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రావిళ్ళ మునిరాజా నాయుడు, డి.వి.నారాయణ, దుర్గా ప్రసాద్, రవీంద్రనాథ్ రెడ్డి, డిల్లీ బాబు, వినయ్, భాస్కర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కలుపునాశినిని ఆవిష్కరణ

విశాలాంధ్ర- తిరుపతి : భారతదేశంలోని వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రగామి సంస్థ అయిన ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ తాజాగా సరికొత్త కలుపు నివారిణి "దినకర్"ను ఆవిష్కరించింది. "దినకర్" నాట్లు వేసిన వరి కోసం ప్రత్యేకంగా రూపొందించిన తర్వాతి తరం కలుపునాశిని. ఈ ఉన్నత స్థాయి ఆవిష్కరణ రైతులకు అత్యాధునిక, స్థిరమైన పంట సంరక్షణ పరిష్కారాలను అందించడంలో కంపెనీకి ఉన్న నిబద్ధతకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ కార్యక్రమానికి భారతదేశం, జపాన్‌ల నుండి విశిష్ట అతిథులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా హొకో కెమికల్ ఇండస్ట్రీ కో.లిమిటెడ్, జపాన్‌కు చెందిన సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ షినిచి హయకావాసాన్, అంతర్జాతీయ విక్రయ విభాగం మేనేజర్ కోచి ఒగిటాసాన్ హాజరయ్యారు. ధనుకా అంతర్జాతీయ భాగస్వాములు ఈ ఆవిష్కరణలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ ధనుకా విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా రమేష్ రెడ్డి-నేషనల్ సేల్స్ హెడ్, హుస్సేన్ వలి-జనరల్ మేనేజర్, సునీల్ కుమార్ -జనరల్ మేనేజర్, డా.ఎం. పరశురామయ్య-సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్, హెర్బిసైడ్స్ పోర్ట్‌ఫోలియో మేనేజర్ అమిత్ మిశ్రా, ఇతర కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాస్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర- పుత్తూరు : రాస్ ఆధ్వర్యంలో టైలరింగ్ పై మహిళలకు శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ నరసింహారావు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారానే ఆర్థిక సాధికారిత సాధ్యమన్నారు.అలాగే ఆదాయభివృద్ధి, చేతి వృత్తులపై శిక్షణ తీసుకోవడంతో ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుందన్నారు.ఆర్థిక కార్యక్రమాలకు కెనరా బ్యాంకు కూడా రుణాలు మంజూరు చేస్తుందన్నారు.అందులో భాగంగా టైలరింగ్ ఉచిత శిక్షణకు టైలరింగ్ మిషన్లు ఉచితంగా అందిస్తూ వున్నామని తెలియజేశారు. అలాగే %శీని% ఇంట్లో ఒక మహిళ చైతన్యవంతురాలు అయితే ఆ కుటుంబం అన్నీ రంగాల్లో ముందుంటుందన్నారు. అనంతరం జనశిక్షణ సంస్థాన్ కో ఆర్డినేటర్ హరి మాట్లాడుతూ 3 నెలలపాటు ప్రతీ రోజు 3 గంటలు టైలరింగ్ లో శిక్షణ తీసుకుని చుడీదార్లు, జాకెట్లు కుట్టడం నేర్చుకున్న మహిళలు టైలరింగ్ ను వృత్తిగా బావించి తద్వారా ఆదాయం మార్గాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు.అనంతరం వారికి దృవీకరణ పత్రాలు అందజేశారు. ఎవరి సహాయం లేకుండా స్వ శక్తితో ఎదుగుతున్న పూర్ణిమ, జమీలాలకు 15 వేల రూపాయలు విలువ చేసే కుట్టు మిషన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, జయంతి, ప్రకాష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

మరిన్ని ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రజల దాహార్తి తీర్చేందుకు మరన్ని ఆర్వోప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. తొట్టంబేడు మండలం పెద్దకన్నలి పంచాయతీ ఎస్టీకాలనీలో గ్రీన్ ప్యానెల్ పరిశ్రమం సీఎస్ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని మంగళవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రీన్ ప్యానెల్ పరిశ్రమ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మండల వ్యాప్తంగా మరన్ని ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని వారిని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో పాలనను నిర్వీర్యం చేశారన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. టీడీపీ అధికారంలోకి రావడంతో పల్లెల అభివృద్ధి కోసం అనేక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, గ్రీన్‌ప్యానెల్ పరిశ్రమ అధికారులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గంగమ్మ జాతర్లకు కల్యాణ వెంకన్న సారె సమర్పణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని వెంకటపతినగర్, దుర్గసముద్రం, ముండ్లపూడి గ్రామాల్లో జరుగుతున్న గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి మంగళవారం రాత్రి సారె సమర్పణ చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ సారెను తీసుకువెళ్లి గ్రామాల్లోని పెద్దలకు అందజేశారు. గ్రామస్తులు, జాతర కమిటీ పెద్దలు చెవిరెడ్డి లక్ష్మీకి సాదర స్వాగతం పలికారు. గంగమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన నడివీధి గంగమ్మలను చెవిరెడ్డి లక్ష్మీ దర్శించుకుని హారతులు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఆమె వెంట వున్నారు..

నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యం:పాశిం

విశాలాంధ్ర - గూడూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు దఫాలుగా.. మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని డీ.ఆర్.డబ్ల్యూ కళాశాలలో ఎపి స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అద్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన పాల్గొని పలువురు నిరుద్యోగులకు నియామక పత్రాలు అందచేశారు.పట్టణంలోని డీ.ఆర్. డబ్ల్యూ కళాశాలలో ఎపి స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అద్వర్యంలో డీ.ఆర్.డబ్ల్యూ మరియు లక్ష్య ఫౌండేషన్ సహకారంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశారు.ఈ జాబ్ మేళాకు 22 వరకు కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.ఐదు వందల మంది వరకు నిరుద్యోగులు హాజరై సద్వినియోగం చేసుకున్నారు. ఈ జాబ్ మేళాకు హాజరైన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా పలువురు నిరుద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మెగా జాబ్ మేళాకు మంచి స్పందన లభించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికే మూడు సార్లు జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యోగాల్లో చేరిన నిరుద్యోగుల్లో చాలామంది మానేస్తున్నా రన్నారు. ఉద్యోగాల్లో కొనసాగాలని సూచించారు.మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పినట్లుగానే నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, లక్ష్య పౌండేషన్ నిర్వాహకులు భాను చంద్రా రెడ్డి, స్కిల్ డెవలప్ మెంట్ అధికారి లోక్ నాథమ్,ప్రిన్సిపాల్ హనుమంత రావు, విద్యాసాగర్, నాయకులు రహీమ్, సోమిశెట్టి చెంచు రామయ్య, మునిగిరీష్, గుండాల లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే స్పందిస్తారా !

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలం లోని చారాల గ్రామ పంచాయతీ చాలాకాలం యస్సి కాలనీ సమీపంలో గల బోర్ వెల్ రూము వద్ద ప్రమాదకర పరిస్థితిలో ట్రాన్స్ ఫార్మర్.గ్రామానికి కూత వేటు దూరంలోనే బోర్ వెల్ రూము ఉంది.అక్కడికి ప్రతిరోజు మంచినీరు వదలడానికి వెళ్తుంటారు,వస్తుంటారు.ఐతే ఊరు కోసం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్,అలాగే బోరు కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్,రెండింటి చుట్టూ ముళ్ళచెట్లు పెరిగాయి,తిప్పతీగ లు విద్యుత్ వైర్లకు పెనవేసుకుందామా వద్దా అని చూస్తున్నాయి.ఒకవేళ అవి గనుక పెనవేసుకుంది ఏ కథకంచికే చేరుతుంది.కావున సంబంధిత అధికారులు ముళ్ళు కంపలు,తిప్పతీగలు తీగలు పై అల్లుకోక మునుపే తొలగించాల్సిన అవసరం ఉంది.అంతే కాకుండా ఇదే ట్రాన్స్ ఫార్మర్ కు దాదాపు మూడు వందల మీటర్ల కేబుల్ వేశారు.కేబుల్ వైర్లుకూడా చేతికందే ఎత్తులో ఉన్నాయి.ఈ విషయమై విద్యుత్ అధికారులకు ఇదివరకే రెండుమూడు పర్యాయాలు తెలియజేయడం జరిగింది.ఐనా సదరు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గమనార్హం.ఇకనైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టుప్రక్కల ముళ్ళు కంపలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

తిరుపతి ఎస్వీ గోశాలకు జంబో ఎయిర్ కూలర్లు వితరణ

టీటీడీ బోర్డు మెంబర్ అనుగోలు రంగశ్రీ చేతులమీదుగా అందజేత

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుమల తిరుపతి దేవస్థానాల బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ మంగళవారం తిరుపతి ఎస్వీ గోశాలను సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గోశాల వద్ద ఏర్పాటు చేసిన అగర్బత్తి తయారీ యూనిట్, పశుల సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు.పశువులకు వేసవిలో వేడి నుంచి ఉపశమనం కలిగించేందుకు గోశాలకు 10జంబో ఎయిర్ కూలర్లు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్, జనసేన నాయకులు హేమకుమార్, మనోజ్, సాయిదేవ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.బోర్డు మెంబర్ రంగశ్రీ మాట్లాడుతూ పశుసంరక్షణ సేవకు ముందుండే ఎస్వీ గోశాల అవసరాలను గుర్తించి తమ వంతు సహాయం అందించామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల పరిపాలనలో భాగంగా ఈ విధమైన సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

చిన్న శేష వాహనంపై విహరించిన వేణుగోపాలుడు

విశాలాంధ్ర -కార్వేటినగరం : కార్వేటి నగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం లో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం చిన్న శేషవాహనంపై మహావిష్ణు అవతారంతో స్వామివారు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర నీరా జనాలతో. హారతులు పట్టారు. అనంతరం 11 గంటల ప్రాంతంలో ఉత్సవమూర్తులకు టీటీడీ అర్చకలచే స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివారికి సాయంత్రం ఊంజల సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి స్వామివారు హంస వాహనంపై మాడా వీధుల్లో ఊరేగించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి వర్షం పడుతున్న కారణంగా పురవీధుల్లో వెళ్లలేదు. ఉదయం స్వామి వారి ముందు బాగాన చిన్నారులచే కోలాటాలు ఎంతగానో భక్తులను ఆకట్టుకుంది.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి:బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా మంగళవారం తీర్థం గ్రామపంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధుల గురించి పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అక్కడి మహిళలకు వివరించడం జరిగినది. అదేవిధంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగినది. గర్భవతులకు బాలింతలకు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తినవలసిన పౌష్టిక ఆహారం విషయాలపై చర్చించడం జరిగినది. గర్భవతులు తప్పనిసరిగా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని తద్వారా కాన్పులను కూడా సులభతరంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు ఆశా వర్కర్ శాంతమ్మ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పచ్చడి మామిడికాయలు కోతకు రెడీ

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం పిచ్చి గుండ్లపల్లి కి చెందిన

మామిడి తోపులో పచ్చడి మామిడికాయలు కోతకు రెడీగా ఉన్నాయి.ఈ కోతకు వచ్చిన మామిడ కాయలను కోసి చెన్నై బెంగళూరు మదనపల్లి మార్కెట్లకు తరలిస్తున్నట్లు మామిడికాయల వ్యాపారి చాంద్ భాషా తెలియజేశారు. ఈ కాయలు పచ్చళ్ళు కు మాత్రమే పనికొస్తాయని మాగ పెట్టి తినడానికి పనికిరావని అందుకోసమే విడతల వారీగా కాపునుకోస్తున్నామని ఆయన తెలియజేశారు 10 ఎకరాల మామిడి తోటలో ఏడెకరాలు పచ్చళ్లకు పనికొచ్చే నాటి కాయలే ఉన్నాయని వాటిని టెంపోల సాయంతో మార్కెట్లకు పంపుతున్నామని ధరలు ఈసారి బాగానే ఉంటాయని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.
తే

రేపు తిరుమలలో హనుమజ్జయంతి

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళదశమినాడు తిరుమల క్షేత్రంలో ఘనంగా నిర్వహించే హనుమజ్జయంతి వేడుకలు ఈ ఏడాది మే 22వ తారీఖున టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహించనుంది. శ్రీవారి ఆలయానికి ఎదురుగానున్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి, కాలినడకబాటలో ఏడవ మైలు వద్ద ఉన్న శ్రీప్రసన్న ఆంజనేయస్వామి వారికి హనుమజ్జ యంతినాడు ప్రత్యేక పూజలు జరుగనుంది.తిరుమలలోని జాపాలి తీర్థంలో కూడా హనుమజ్జయంతి ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా సాంప్రదాయానుసారం టీటీడీ తరపున శ్రీ జపాలి హనుమాన్‌కు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. కాగా మొదటి ఘాట్‌రోడ్డులోని ఏడవమైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహానికి అదే రోజు సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను టీటీడీ నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టీటీడీ భక్తులు, స్థానికుల సౌకర్యార్థం ఉచిత రవాణా సౌకర్యాన్ని తిరుమల నుండి ఏడో మైలుకు, తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తున్నది.

పలుచోట్ల గంట సేపు భారీ వర్షం

విశాలాంధ్ర -పుత్తూరు: పుత్తూరు నారాయణ వనం, వడమాలపేట,నగరి పలు మండలాల్లో పరిసర ప్రాంతాలలో మంగళవారం సాయంత్రం గంటసేపు భారీ వర్షం పడతా ఉరుములు మెరుపులు తో భారీ వర్షం పుత్తూరు నారాయణవనం వడమల పేట నగిరి పలుచోట్ల వర్షం పడటంతో .ప్రజలు ఉక్కపోత తో ఉక్కిరి బిక్కరయ్యారు..దీంతో సాయంత్రం 4 గంటలకు గంటసేపు వర్షం కురిసింది. దీంతో ప్రజలు కొంత ఉపశమనాన్ని పొందారు.

అమ్మవారి సేవలో జైళ్ల శాఖ డిజిపి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ డిజిపి అంజని కుమార్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ అధికారులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి అర్చకులు వేద ఆశీర్వచనాలు, ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ దేవరాజులు, ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్, చిత్తూరు జిల్లా సబ్ జైళ్ల డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి, తిరుచానూరు సిఐ. సునీల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పంచలోహపు విగ్రహం వితరణ

విశాలాంధ్ర-కార్వేటినగరం: శ్రీ శిష్ట సౌందర్యవల్లి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయమునకు ఆరువేటిన గరం వాస్తవ్యులైన పాలప రెడ్డి శ్రీదేవి రెడ్డి ప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయము నందు జరిగే ప్రదోషో పూజకు వృషభం, పార్వతి పరమేశ్వరుల యొక్క పంచలోహపు విగ్రహం 44 కేజీల 160 గ్రాములతో తయారుచేసి వితరణ చేశారు. దీంతో వారికి వారి కుటుంబ సభ్యులకి ఆ దేవ దేవుణ్ణి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, ఆలయ కమిటీ వారు ఆ కుటుంబ సభ్యులకు శేష వస్త్రముతో సత్కరించారు. అనంతరం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. 24వ తేదీ శనివారం శని త్రయోదశి ఆలయమునందు గణపతి పూజ, పుణ్యావాచనం, అంకురార్పణం, కలసస్థాపన, జపం, పంచగవ్య అభిషేకం, ఆవాహిత్ హెూమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కేయం కోదండపాణి మొదలియా ర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులందరూ పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటన కోరారు.

కొత్త లేఅవుట్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలోని సూళ్లూరు పేట, నాయుడుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో కొత్తగా లేఅవుట్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను పరిశీలన చేస్తున్నామని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం తుడా అధికారులతో కలసి నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో లేఅవుట్లు వేయడానికి అనువైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా తుడా పరిధిలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండే భూములను గుర్తిస్తున్నామని అన్నారు. ఆ భూములు కొనుగోలు చేసి అందులో లేఅవుట్లు వేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఉపాధ్యక్షులను కలిసి సూళ్లూరుపేట లోని పార్క్ ను, రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. తుడా పరిధిలో బడ్జెట్ పరిశీలించి అన్ని పనులు చేయిస్తామని అన్నారు. ఈ స్థల పరిశీలనలో తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, సిపిఒ దేవికుమారి, ఎల్.ఏ.ఓ. సుజన, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వసతి గృహాల మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధించిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువులోపు పంపించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరం నందు జరిగిన సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులు, ఇంజినీరింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మతులకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజాసోము, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని జీవకోన, రాజీవ్ గాంధీ కాలని తదితర ప్రాంతాల్లో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనులను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవకోన వంటి ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలని, ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని అన్నారు. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త తొలగించడం, కాలువలు శుభ్రం చేయడం వంటివి ప్రణాళికాబద్దంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడా ఈఈ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, తదితరులు ఉన్నారు.

25న సివిల్ సర్వీసెస్ పరీక్షలు

ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : ఈ మే 25న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై డిఆర్ఓ నరసింహులు, సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదిన నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు తిరుపతి జిల్లాలో 13 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందనీ 5261 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షలను పకడ్బం దీగా ఎటువంటి అవకతవకలు తావు లేకుండా నిర్వహించాలని సూచిం చారు. ఈపరీక్షలు ఉదయం, మధ్యాహ్నం జరుగుతాయని తెలిపారు. (2 సెషన్స్) ఉ. 9.30 నుండి ఉ 11.30, వరకు, మ. 2.30 నుండి మ 4.30 వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కగా, పకడ్బం దీగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రా నిక్ పరికరాలు, అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అడిషనల్ ఎస్పీ, తిరుపతి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్, డిఎంహెచ్ఓ, డ్వామా పిడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయండి

అధికారులతో కలెక్టర్ వర్చువల్ గా సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పనుల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పిడిలు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యతతో పనులు పూర్తి కావాలని అన్నారు. తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.